గొట్టిపాళెం నల్లమల గుట్టలలో ఉన్న చిన్న కుగ్రామం. సిరిసంపదల నెరుగని నన్న కారురైతుల కావాసం. ఈ పల్లీయులకు వ్యవసాయం కంటె గోపాలన ప్రధాన వృత్తి.

గొట్టుపాళెం చాలా మిట్టప్రాంతం. దాని చుట్టూ మెట్టపొలము ఉంది. పొలములకు పెట్టని కంచెలాగ గుట్టలు చుట్టి ఉన్నవి.

గ్రామ వ్యవసాయమంతా కేవలము వర్షం మీదనే ఆధారమై ఉంటుంది. స్వతస్సిద్ధమైనవిగాని, కృత్రిమములైనవి గాని పంటల కాధారమైన నీటి వనరులు లేవు. వేసవియందు గ్రామమున త్రాగు నీటికి ఎద్దడి తాండవిస్తుంది.



# చిరంజీవులు

కొలంశెట్టి లక్ష్మీనారాయణ

*ఒకరిపట్ల ప్రేమ అందరిపట్ల ప్రేమకుపునాది. ఒకరిపై ప్రేమ భగ్నమైనా జీవితం నాశనంకాదు. శాశ్వతత్వమూ సాధ్యమే.*

వర్షాకాలమందు వర్షించెడి వానలకు గొట్టు పొలం మిట్టభూములందు సజ్జలు సమృద్ధిగా పండుతాయి. మెట్టపంటలన్నీ పుష్కలంగా అందుతాయి. సజ్జలు, పెసలు, నువ్వులు, ఉలవలు, కందులు, అలసందులు ఆ పల్లెవాసుల కాహార పదార్థములు. అవే ఆగ్రామ జనుల సంవత్సరమునకైన ఆహారధాన్యములు.

శ్రమను, బాధను తేలికగా తీసుకొనువేగాక, వానికి చక్కగా అలవాటుపడిన కర్మిష్ఠులా గ్రామవాసులు. కపటము లౌకికము తెలియని కృషీవలురు. సనాతన ధర్మిష్ఠులు, త్యాగశీలులు, ద్వాంత మనస్కులు, తమసాజీవనులు.

గొట్టుపొలమున గొర్రెల మేపుకొంటూ గోపన్న అను యువకుడు తల్లితో గూడ గుట్టుగా కాపురము చేసికొంటున్నాడు. గోపన్నకు గొర్రె లొకవంతు (వంతు సుమారు 30 గొర్రెలు) దప్ప, గొర్రె పండుకొనుటకైనా పొలములేదు. ఆ గొర్రెలే వారి జీవనాధారము.

గోపన్నకు వింశతి వత్సరములు నిండినవి. అతని శరీరము చక్కగా ఎదిగి సౌష్ఠవంగా, శక్తివంతముగా ఉంది. వాని తల్లికి షష్టి పూర్తియై శరీరము కృశించి, నీరసించినది. ఆమె తన ప్రాణముండగానే తనయునికి పెండ్లి చేసి తనువు చాలించనెంచినది గాని, కాలము కలిసిరాక గోపన్న కల్యాణము దిగివచ్చినదికాదు. పేదవానికి పెద్దకాలానికే గాని లగ్నము పరుగెత్తి ముందునకు రాదు.

గోపన్నకు పెండ్లి కాకముందే తల్లి "గోవిందా!" అని తనువు వదిలినది. మాతృ

# చిరంజీవులు

వియోగం గోపన్నను దీనుని చేసివేసినది. అతని దుఃఖాని కంతులేదు. బాధగా బ్రతుకుట కంటె వానికి వేరొక గత్యంతరము లేదు.

గోపన్న గోడు మాన్పెడివారు లేరు. అతనికి అన్నపాన స్నానములు అమరుట లేదు. ఆలించి లాలించి పాలించువారును లేరు. కాని గోపన్న బాధనెల్ల భరించి కష్టముల నిష్టము వనే అనుభవించెడి వాడు.

గోపన్న మురళి వాయించుటయందు నేర్పరి. అతడు గొర్రెల మేపుకొంటూ, మురళి వాయించుచూ, తన సంగీతమున పరిసరమును, ప్రకృతిని, ప్రాణులను పులకింప చేస్తున్నవాడు. తానూ సంగీతమున లీనమై తన కష్టముల మరచిపోతూంటాడు. గానము మానవుని జీవన యానమును తేలిక పరచెడి ఔషధము. అదే భగవంతుని వశపరచుకొనెడి సాధనమై ఉన్నది.

*    *    *    *

అది వసంత సంధ్యాసమయము. దినచర్యలో అలిసిపోయిన సూర్యదేవునికి సముద్రమనెడి అర్ఘ్యపాత్రమున ఛాయాదేవి నీరాజన మిస్తున్నది. సంధ్య సానువులు సాగివస్తున్నవి. ప్రాణికోట్లు పగలు తమ పనులు పూర్తిచేసుకొని గృహోన్ముఖు లగుచున్నవి.

గోపన్న కొండ దిగి ఒక గుండు మీద కూర్చుండి మురళి వాయింప మొదలిడినాడు.


గోపన్న గొర్రెలు మురళినాదము విని హెచ్చరిక చేసినట్లు వెనుదిరిగి ఇంటి ముఖము పట్టి కొండ దిగుచున్నవి. గోపన్న వేణునాదము పరిసర ప్రాంతమును పరవశింపచేస్తున్నది. గోపన్న కూడ గానములో లీనమైపోయాడు.

గోపన్న కూర్చుండిన గుండుకు గొలుసు దూరమున గంగిపిల్ల పొలములో గడ్డి కోసు కొంటున్నది. గోపన్న వేణునాదము వీనుల విందై, అమృతపు సోనల పొందై గంగిపిల్ల గుండెకు హత్తుకొన్నది.

గంగిపిల్ల గానము వింటూ తన పనిని మరిచి పోయింది. ఆమె శరీరమంతా గగుర్పొడిచి, హృదయము ఆనందడోలికల నుయ్యాలలూగి మనసు నయ్యాటలకు సంసిద్ధమైనది. గంగిపిల్ల గానమునుండి మనసు మరలించుకొన లేకపోయినది. గంగిపిల్ల కూడా గాయకురాలు. కంఠమెత్తి కోకిలలాగ పాడి మయూరములాగ ఆడగలదు. ఆమె చేసెడి పనిని చేలో విడిచి గోపన్న వద్దకు వెడలింది. కళాహృదయులకు కళావధానము సర్వ సామాన్యము.

గోపన్న గంగిపిల్ల రాకను గమనించనే లేదు. నిమీలిత నేత్రుడై గోపన్న గానోన్మత్తతతో కన్నుగానక ఉన్నాడు. గంగిపిల్ల గోపన్న ఎదుటికి వచ్చి నిలబడి సంగీతం వింటున్నది. సంధ్యగాలు లామె చీర చెరగుల నెత్తి ఆడించు చున్నవి. గాలిలో విహరించెడి ఆ చీర చెరగుల గల ఆ చిన్నది చూచుటకు పురివిప్పి ఆడు మయూరమువలె ఉంది. కోకిల గానమును, మయూర నాట్యమును జూచెడి


లిటిల్స్
ఓరియంటల్
బామ్



డెబ్బయి అయిదు సంవత్సరాలకుపైగా, సమస్తమైన జలుబులను, పోటులను, నొప్పులను నివారించుటలో నమ్మకమైన మందు

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2.

LITTLE'S

LOB-509

ప్రేక్షక లోకమువలె పరిసరమంతా వారిని పాలించి చూస్తున్నది.

ఉన్నట్టుండి గోపన్న గానము ఆగిపోయింది. నిశ్శబ్దము నిండిపోయింది. పిల్లనగ్రోవి పెదవులకు దూరమైంది. కన్నులు తెరచి గంగిపిల్లను చూచిన గోపన్నయందు ఏదో నిర్హేతుక సంచలనము బయలుదేరినది. దేహమును స్వాధీనపరచుకొంటూ గోపన్న గంగిపిల్లను చూచి చిన్న చిరునవ్వు నవ్వినాడు. అతని చిరునవ్వులో, కన్నులలో సిగ్గు దొంతరలు చిందులాడినవి.

గానము నిలుపుటవలన గంగిపిల్ల నిలుచున్న చోటునుండి రెండడుగులు గోపన్న ముందుకు నడిచినది. వయ్యారంగా వానిముందు నిలిచి వలపుగా మాటలాడింది.

"గోపన్న బావా! నీ సెంగీతము నాకు సానసాన సంతోసమిచ్చింది. నాను ఒల్లు మరచి నీకాడికి కదలి వచ్చిండాను. నీపాట ఇంతుంతే యింకెప్పుడూ నీ కాడనే ఉందామనిపిత్తుంది. అప్పుడే ఆపేసినావ్ మళ్ళా అందుకో బావా! అను (నేను) యింతాను" అంటూ అమాయకంగా, ఆశగా పల్లెటూరి అనాగరక భాషలో పలికింది గంగిపిల్ల.

"నీకేమే పిల్లా! నే పాడతాంటే ఉవ్వు ఇంటావు. నువ్వు మారాజు బిడ్డవు. నానాడ దిక్కులేనోణ్ణి. కొంపకెళ్ళి సంకటి చేసుకోద్దూ! అదో! ఆ జీవాలు కూడా అప్పుడే వచ్చిండాయ్" అంటూ గోపన్న పల్లె విదిలించి వెళ్ళిపోవుటకు సిద్ధపడ్డాడు. అతని వాక్కులలో నగ్నసత్యము నాట్యము చేస్తున్నది. అతని అసహాయ స్థితికి గంగిపిల్లయందు జాలికలిగి గుండెలో గంగ ప్రవహించినది.

"ఆయ్! బావా! అను నిన్ను పెండ్లాడతా! నన్ను కట్టుకొని కాపురము సేసుకో! అమ్మతోడు. అబద్దము గాదు. నీ పాటకు నా బతుకు నీ పాదాలకింద పరుచ్చాను" అన్నది గంగిపిల్ల. ఆమె ముఖములో నిశ్చలత్వము దప్ప మరే భావము లేదు.

గంగిపిల్ల మాటలు గోపన్నను ముగ్ధుణ్ణి చేసినా ఆమె పరిహాసము లాడుతున్నదనియే గోపన్న భావించి కొంత సిగ్గుపడ్డాడు. ఆనందము వెదజల్లెడి వీక్షణములతో గంపంత కండ్లు చేసికొని గంగిపిల్లను చూచాడు.

"పిల్లా! చెలగాట లాడుతుండావు. మీ నాయన నిన్ను నా కిత్తాడా? అయినా ఆయన్ని నా కెందుకు? నా నెళ్ళుతుండా" నంటూ గోపన్న అటనుంచి లేచి వెళ్ళిపోయాడు. గంగిపిల్ల వెనుదిరిగి ఏటి కేగింది.

గంగిపిల్ల పదహారేండ్ల పల్లె పడుచు. గొట్టుపాళెం కొమ్మన్నకు ఏకైక పుత్రికామణి. గ్రామ దేవత గంగమ్మ వరమున కలిగిన బిడ్డయని కొమ్మన్న బిడ్డకు గంగమ్మ యని పేరు పెట్టుకొని గారాబంగా పెంచుకొన్నాడు.



ఎవరిదీ గెలుపు? ఫోటో—యశవంత్ నఖారే (రాజపూర్)

ప్రేమ గలవాండ్లందరు గంగమ్మను "గంగిపిల్ల" అని ముద్దుగా పిలుస్తూంటారు. తుద కా పేరే స్థిరపడిపోయింది.

గంగిపిల్ల సద్గుణరాశి. విశాలమైన కనుదోయి, నల్లని నెరివేణులు, చామనఛాయ, అందమైన తెలివిగల మోమున గంగిపిల్ల గంధర్వ కన్యలాగ ఉంటుంది. గంగిపిల్ల కెన్నెన్నో సంబంధాలు వచ్చినవి కాని వానిని గంగిపిల్ల ఖాతరు చెయ్యనే లేదు.

ఆ సాయంత్రమే గంగిపిల్ల అబ్బడి వద్ద కెళ్ళి తన అభిప్రాయమును తెల్పుకొన్నది. తల్లికి తన నిర్ణయాన్ని తెలియజేసినది. ఆ కానక కన్నబిడ్డ యొక్క కడపటి కోరికను తల్లితండ్రులు కాదనలేక గంగిపిల్లను గోపన్న కిచ్చి పెండ్లి చేసినారు.

గంగిపిల్ల కన్నవారిని మరిచి గోపన్నతో ఐక్యమైపోయినది. ఆమె గోపన్న పొందున లోకమునే మరిచిపోయినది. "ఏమే పిల్లా! మమ్మంతా మరచిపోయావే!" అని ఎవరైనా ప్రశ్నిస్తే, "ఆడు నామాట జవదాటకుంటాడు. నా నాడికి పేణా లిచ్చెత్తా. ఆడుగాక నాకు అవతల పట్టదు" అని గంగిపిల్ల ముక్తసరిగా జవాబు చెప్పెడిది.

వేకువనే నిద్రలేచి వేగిరంగా సంకటి చేసికొని కొంత తిని కొంత కట్టుకొని దంపతు లిద్దరూ కొండకు గొర్రెలు తోలుకొని వెళ్ళుతారు. గంగిపిల్లకు కాన్కగా పుట్టింటివా రొక మంద గొర్రెలను ఇచ్చారు. రెండు మందల జీవాలను దంపతు లిద్దరూ మేపుకొంటున్నారు.

గోపన్న గంగిపిల్లలకు పవలురేయి అను భేదము లేకుండా కాలము గడువసాగినది. వారికి దిన మొక క్షణముగా గడచిపోవ సాగినది. పగలెల్లా వారు కొండ కోనలలో తిరిగి తిరిగి గోపాలన జేస్తూ గానోన్మత్త ప్రేమోన్మత్తులై ఉంటారు. లోకపు గొడవే వారికి పట్టేది గాదు. ఈర్ష్య, ద్వేషము, అసూయ యనెడి లోకపు భౌతిక అవధులనే మరచి ఆ ప్రేమికు లేకమైపోయారు.

ఈ ప్రణయ దంపతుల ఆటపాటలకు పరిసరమెల్లా నాటకరంగముగా నైనది. వారి జీవిత నాటకమున రసవత్తరంగా నడకసాగినది. ఆ పరిసరములందు ఆ ప్రణయ జీవుల ఆట పాటలు కనని, వినని వారు లేరు. వారి గాన నాట్యములకు గగుర్పొడవని ప్రాణి గాని, పదార్థముగాని ఆ ప్రాంతమున లేదు. ప్రకృతి సైతము వారి పాటలకు పరవశించెడిది.

గొట్టుపాళెం నీటికి గొట్టు కొంప. వేసవిఅంతా నీటి ఎద్దడి ఎదురౌతుంది. వర్షాకాలమున మాత్రం గ్రామమంతా భూములు చవికి పీ రూరుతుంటుంది. కొంపలన్నీ నెమ్మగా ఉంటాయి. ఎటు చూచినా నీటి కాలువలు కలకలలాడుతూంటాయి. జనవరి నెలతో జలజల నడిచే ఝురులన్ని ఎండిపోయి, వాటి నామ రూపములే లేకుండా పోతాయి.

కొండమీద మాత్రం నీటి చెలమ ఉంది. అది వేసవిలో కూడా ఊరి నీరు పారించుతుంది. ఆ నీరు పల్లె ప్రాంతాలకు రాదు. పందెం వేసికొన్నట్టు కొండమీదుగానే ప్రవహించి దూరంగా పరుగెత్తిపోయి, లోయలో పడిపోతుంటుంది. పల్లీయులు నీరు చెలమనుండియే తీసికెళ్ళుతూంటారు. పశువులు కొండమీదనే నీరు త్రావి కొంప జేరుకొంటుంటాయి. మనుష్యులకూ, పశువులకూ కూడ వేసవియందు ఆ ఏకైక భగవత్ప్రసాదిత చెలమయే ఆధారం.

గోపన్న గంగిపిల్లల ప్రణయలత పుష్పించి

నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే భాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్ హౌస్,

విజయవాడ—2.

తాంబూలములకు

యాలక్కాయ,లవంగము యిప్పుడు అక్కరలేదు.

రూచి

సుగంధ ద్రవ్య సముదాయము.

పచ్చకర్పూరం, కుంకు పువ్వు చేర్చబడినది.

అన్ని కిరాణా కొట్లలో దొరుకును.

కిళ్లీకొట్లలో వాడబడుచున్నది.

½ పౌ. రు. 3—25, పోస్టేజి అదనం.

నానాకాస్మటిక్సు, విజయవాడ—2.



ఆహార లోటువల్ల మీరు నీరసించిపోతున్నారా?

ఆల్‌బో-సాంగ్ సేవించండి

దివ్యమైనది మరియు సామాన్య పోషక ఆహారమును పొదుపుగాను వైజ్ఞానికంగాను బలపరచును.

టీ, కాఫీ, పాలు, గంజి, పళ్ల రసం మొదలైనవాటితో కలిపితే ప్రీతైన రుచిగలది. ఆల్‌బో-సాంగ్, శిశువులకు, ఎదిగే పిల్లలకు, చంటి బిడ్డ-తల్లులకు, మెదడునుపయోగించే పనివారికి, వృద్ధులకు, బలహీనతకు, రక్తహీనతకు మరియు రోగ విముక్తులై కోలుకుంటున్న వారికి, దివ్యమైనబలవర్ధక ఆహారము.



పౌడర్‌గాను, బిళ్లలుగాను దొరుకు చున్నది.

జె. అండ్ జె. డిషేన్

హైదరాబాద్

# చిరంజీవులు

ఫలించినది. గంగిపిల్ల మగబిడ్డను కన్నది. గోపన్న సంతోషము కొండ లెక్కి కూర్చున్నది. కాని అతని సంతోష మెంతోకాలము నిలిచింది కాదు. కాలపురుషుని కర్కశ రథచక్రాలు గోపన్న గంగిపిల్లల ప్రణయ లతలపైకి పయనించినవి. గంగిపిల్లకు బాలింత జాడ్యము వచ్చింది.

అది నిండువేసవి రాత్రి. వెండి వెన్నెల జగము నిండినను కారుమబ్బులు తెరలు తెరలుగా చంద్రుని కప్పుచున్నవి. నట్టనడిరాత్రికి గొట్టు పాకెమునందు చుట్టు గుడిసెకు నిప్పు తగుల్కొన్నది. మంటలు మింటికి లేచి, ఆకలిగొన్న రాక్షసిలాగ అగ్ని నాలుకలు చాచుచున్నది.

పల్లెవాసులంతా అగ్నిని అదుపులో నుంచుకొనుటకై శతవిధాలా ప్రయత్నించి విఫలులయ్యారు. పల్లె మొత్తం పాతిక నిమిషాలలో బుగ్గియై పోయినది. ప్రజలంతా నిర్వాసులైనారు. గోపన్న గంగిపిల్లను పసిపాపను తెచ్చి చెట్టుక్రింద బెట్టుకొన్నాడు.

ఊరంతా ఆక్రందనాలతో, గోలతో, ఏడ్పులతో నిండిపోయింది. ఆబాలగోపాలము శోకార్తులతో అలమటించి పోతున్నారు. ఒకరినొకరు విచారించేటట్లు లేదు. ఎవళ్ళగోడవ వాళ్ళదిగా ఉంది. గగ్గోలుతో, దుఃఖముతో పల్లెవాసులంతా పడిపడి ఏడుస్తున్నారు. అచట శోకదేవత మూర్తీభవించి విహరింపసాగినది.

గంగిపిల్ల గోపన్నను దగ్గరకు రమ్మని చేయెత్తి సైగ చేసింది. గోపన్న దాపుకు చేరినంతనే గంగిపిల్ల "దాహం" అంటూ ఆవులించినది.గోపన్న గుండె గుభేల్‌మన్నది. ఇంట నీరు లేదు. ఉన్న కడవలు రెండూ పగిలిపోయాయి. పానీయానికై పల్లెంతా పరుగెత్తినాడు. ఎక్కడా నీరు లేదు గాని అంతా నిప్పే మిగిలింది.

ప్రతి మనిషి ప్రతియింట పానీయమునకై పరిశోధించారు. కాని ఫలితం లేదు. గ్రుక్కెడు నీరు లభించినది కాదు. కడవ లూడ్చి నీరంతా నిప్పుల పాలుజేసికొన్నారు.

గంగిపిల్లకు దాహవేగము హెచ్చిపోయింది. నాలుక పిడుచగట్టుకొని పోయినది. శరీరమంతా స్పృహదప్పినది. క్షణక్షణానికి మృత్యువు గంగిపిల్లకు సమీప మౌతున్నది. "దాహం" అనెడి మాట కూడ గంగిపిల్లనోట రాలేదు.

గోపన్న ఆ రాత్రికాలముననే కొండపైకి నీటికై పరుగెత్తినాడు. అంతలో దాహబాధ కాగలేక గంగిపిల్ల దేహమే చాలించినది.

గోపన్న నీరుగొని వచ్చునప్పటికి గంగిపిల్ల ప్రాణం పోయింది. గంగిపిల్ల కడ గోపన్న కుప్పగా కూలిపోయి బోరున ఏడ్చినాడు. మిన్ను విరిగి గోపన్న మీద బడినట్లయినది. అగ్నివెంట మృత్యువుతోడై అనేక ప్రాణులను తీసింది.

ఇల్లుపోయి, ఇల్లాలు పోయింది. గోపన్న గోడున కవధులులేవు. తల్లివెంట శిశువు కూడ

తనువు చాలించినది. గోపన్న గంగిపిల్ల కళేబరము మీదబడి ఇట్లన్నాడు: "పిల్లా! నేను నీరు తెచ్చే టప్పటికే చచ్చిపోనావు. కాని నాను నీకోర్కె తీరందే చావను" అని అప్రయత్నంగా పలికినాడు.

గోపన్న నిర్జీవ యంత్రమై పోయాడు. వాని కాపురము కలలాగ కరగిపోయినది. వారము రోజులలో పల్లెవాసులు కొంపలు నిలబెట్టుకొన్నారు. గ్రామ జీవితము యథావిధిగా సాగిపోతున్నది. గోపన్న బ్రతుకు మాత్రం బాధగా, భారంగా ఉంది.

జంటగా మెలగిన స్థలములందు ఒంటిగా మెలగుటకు గోపన్నకు తీరని లోపమైనది. గౌరి యలప్పి దీనంగా, ప్రకృతి అంతా నిర్వీర్యంగా గోపన్న ముందు విలపించు నట్లుండేది. గతము తలచుకొంటూ భారంగా కాలము నెట్టుకుపోతున్నాడు గోపన్న.

సంవత్సరం సాగిపోయింది. అది వేసవి మిట్ట మధ్యాహ్నము. సూర్యభగవానుడు మింట మండిపోతున్నాడు. మార్తాండుని మండు టెండలో ప్రపంచమంతా వగర్చుతున్నది. గోపన్న ఆ మధ్యాహ్నవేళ కొండమీద గొర్రెల మేపుకొంటున్నాడు.

గోపన్నకు దాహంవేసింది. తిన్నగా సెలయేరు వద్దకు నడిచి నీరుత్రావి, నిలుచుండి వెనుదిరిగి చూచాడు. గంగిపిల్ల సమాధి గోపన్నకు గోచరించినది. దూరముగా, క్రింద నుండు గోరి గోపన్న కన్నులకు నబ్బుబిళ్ళవలె చిన్నదిగా ముచ్చటగా గోచరించింది. గోపన్న తన చూపు మరల్చకుండా సమాధిని చూడసాగాడు. అతని మనసు లోకము మరచి గంగిపిల్ల లోకమున పడింది.

క్రమక్రమంగా గోపన్న స్మృతిపథమున గంగిపిల్ల దూరమున సమాధిపై నిలిచి, దీనంగా 'దాహం' అడిగినట్లయింది. తటాలున గోపన్న వెనుదిరిగి చూశాడు. గంగాభవాని ఝరీ రూపమున జలజలా కదలిపోతున్నది. హఠాత్తుగా గోపన్న మెదడున మెఱపులాంటి ఊహ పొడమినది.

గోపన్న శరీరమంతా పులకించినది. ఉత్సాహం పెల్లుబికి వెయ్యియేనుగుల బలం కలిగినట్లయినది. అమరత్వం సిద్ధించినంత ఆనందము వెలసింది. భగీరథుని ముందు భాగీరథి నిలచినటులున్నది. సంతోషముతో పరిసరమంతా పరిశీలించాడు. గొర్రెలను లెక్కపెట్టినాడు. అతడేదో నిశ్చయానికి వచ్చాడు.

గోపన్న ప్రతిదినము పిల్లనగ్రోవికి బదులు గునపము, గొడ్డలి, కొడవలి నెత్తుకొని గొర్రెల వెంట కొండకువెళ్ళుచున్నాడు. ప్రతి దినము కోన వెంబడి నిండియున్న పొదలను, ద్రుమాలను నరికివేయుచున్నాడు. అడ్డదిడ్డముగా మున్న రాళ్ళను,గుండ్లను అవలకు నెట్టి కాలువ నేర్పాటు చేయుచున్నాడు.

కాలువకు పెద్ద కష్టము చేయనవసరము లేక పోయినది. కొండ పైభాగమున నుండి వర్షధార వలన కలిగిన నీటిచార స్వతస్సిద్ధంగా యేర్పడిఉంది. ఆ నీరు అటూ యిటూ పారలకుండా సూటిగా నడచుటకు వలసిన ఏర్పాటు గోపన్న చేశాడు. రెండు సంవత్సరాలలో కాలువ పని ముగిసినది.

రెండు సంవత్సరాల గోపన్న శ్రమ ఫలితంగా కొండనుండి క్రిందికి కాలువ క్రమబద్ధంగా తయారైనది. అప్పటి కతనికేదో పెద్ద బాధ్యత తీరినట్లయి, హృదయము తేలికపడింది. అంతలో వేసవి వచ్చి కూర్చున్నది.

గోపన్న రెండు వందల జీవాలు నేడు నాలుగు వందలైనవి. గొర్రెల మంద నెల్ల నొకేసారి విక్రయించాడు గోపన్న. సుమారు మూడువేల రూపాయల రొఖ్ఖం చేతికి చిక్కింది.

గోపన్న తొలుత గంగిపిల్ల సమాధిని సిమెంటుతో భద్రముచేయించాడు. తర్వాత దాని చుట్టూ చిన్న చెరువును కట్టించాడు. నెల రోజులలోనే పని పూర్తియైనది.

అంతలో వేసవి నడికొన్నది. గ్రామ మంతా నీటి ఎద్దటితో అల్లాడుతున్నారు. గోపన్న ఉదయముననే లేచి, గునపము దీసికొని కొండపైకెక్కినాడు. అటునుండి క్రిందనున్న తన భార్య సమాధిని జూచి చిరునవ్వు నవ్వి, పల్లెను ఆశీర్వదించినాడు. అతని హృదయము పరిపూర్ణానందముతో పొంగి పోతున్నది.

కాలువ ముఖభాగమున, సెలయేటి ప్రక్కగా నున్న చట్టు బండను గునపముతో కదలించి, సెలయేటి కడ్డుగా త్రోశాడు. రాయి దొర్లుతూ వెళ్ళి సెలయేటి కడ్డపడి ప్రవాహమును ఆపి వేసి తీవిగా తిష్ఠవేసికొన్నది. ఆ రాయి బెడుసునకానికి ప్రవాహము బెదరి తన మార్గమును మార్చుకొన్నది. నీరు గోపన్న దీసిన కాలువ వెంట గలగల కదలిపోవసాగింది.


గంగానదిని వెంటగొనివచ్చు భగీరథుని వలె సెలయేటిని పిలుచుకొని గోపన్న కాలువ వెంట కొండ దిగ వస్తున్నాడు. అత డానందమున అన్నపానములే,మరచి దినమంతా కాలువ వెంట నీటిని నడిపించుచునే ఉండిపోయాడు.

సాయంకాలానికి గంగ ప్రవహించి గంగిపిల్ల సమాధిని ఆవరించి చుట్టూ మడుగు కట్టింది. పశువులు కాలువ వెంట వచ్చేడి నీరు త్రావి సంతోషంతో గోపన్నను 'చిరంజీవి' వగుమని ఆశీర్వదించినట్లు మోరలెత్తి గోపన్నను చూస్తున్నవి. పల్లెపడుచులెల్లా కడవ లెత్తుకొని చెరువుకు నీటికి వచ్చి గంగిపిల్ల సమాధికి నమస్కరించి, గంగలచెర్వు నీరు గొంపోవుచున్నారు.

బాగా శ్రమించి దినమంతా ఎండలో పని చేసిన గోపన్న వడదెబ్బతో గంగిపిల్ల గోరిని సమీపించి, "గంగిపిల్లా! నీ దాహం తీర్చుకో!"అంటూ సమాధిపై వ్రాలి శాశ్వతానందములో లీనమైపోయాడు.

గొట్టుపాళెం సుభిక్షమైనది. గంగల చెర్వు, గోపన్న కాల్వయని ప్రజలు నేటికీ పిలుచుకొంటూ ఆ ప్రణయజీవుల కథలు చెప్పుకొంటూ వారిని గ్రామ దేవతలుగా పూజిస్తున్నారు. ★


డాక్టరు కండి



హోమియోపతి పోస్టుద్వారా నేర్చి ఎం. డి. హెచ్. డిప్లమో యివ్వబడును. విశిష్టమైనవృత్తి. బాబులు ఇంగ్లీషులోనే వ్రాయండి,

HIND HOMOEOPATHIC COLLEGE (W.A.P.)
Sonepat (Delhi)

మీరు నిద్రించునప్పుడు
ఉబ్బసపు తెమడను
సడలించును

ఊపిరి బిగదీయుట, దగ్గు, శ్లేష్మము, గొంతు నొప్పి, ఉబ్బసము, రొమ్ము పడిశము, జలుబు మరియు గవత జ్వరము మొదలగు వ్యాధులతో బాధ పడు వేలకొలది రోగులు యిక వీటికి భయపడనక్కర లేదు. అమెరికా దేశపు ఆధునిక విధానముతో శాస్త్రోక్తముగా తయారైన ఈ మందు, గొంతు, ముక్కు మొదలగు భాగములను రక్తము ద్వారా వ్యాపించి శ్లేష్మమును హరించును. వెంటనే ఊపిరి బాగుగా వచ్చును. దగ్గు శ్లేష్మము తగ్గి పసిబిడ్డవలె నిద్రించగలరు. పూర్తిగా తృప్తి నిచ్చుటకు గ్యారంటీ ఇవ్వబడిన 'మెండకో' (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.




మిమ్ము దొంగల నుండి అడవి జంతువులనుండి కాపాడుకొనండి. యాత్రికులకు, వింటులకు డ్రామాలకు పనికి వచ్చును. లైసెన్సు ఆటోమాటిక్ రివాల్వరు. కండ్లు చెదరగొట్టి మంటలు మిమ్ము అపాయంనుంచి కాపాడును. ధరలు: నం. 778, రు. 6—50, 889 రు.8—50, 1001 రు13—50లు. 25 తోటాలు ఉచితం. అదనం 100 తోటాలు రు. 5/— తోలు సంచి రు. 6/— లైసెన్సు అక్కరలేదు. పోస్టేజి రు. 2/— అదనం.

INDIAN CHAMBER OF SCIENCE (W.A.P.)
Jullundur City.